నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 17, ఫిబ్రవరి 2026 పేజీలు:4

# యూరియా మాటున లింకు దోపిడీ




- రైతుల రక్తం తాగుతున్న ప్రైవేట్ వ్యాపారులు!
- వ్యాపారుల ఇష్టారాజ్యం.. అధికారుల మౌనం..

2

## వనపర్తి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మిడిదొడ్డి మాధవి

### వైస్ ఛైర్మన్‌గా మధుసూదన్ గౌడ్

- చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లు
- కౌన్సిల్ ఎన్నికను శాంతియుతంగా పూర్తిచేసిన ఎన్నికల అధికారి సుబ్రహ్మణ్యం







వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 16:

**వనపర్తి మునిసిపాలిటీని 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్** పార్టీ హస్త గతం చేసుకుంది. ఎమ్మెల్యేకు అత్యంత ఆప్త మిత్రులుగా వెలుగొందుతున్న ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి మిడిదొడ్డి మాధవిని చైర్మన్‌గా అవకాశం కల్పించగా వైస్ చైర్మన్‌గా పదవ వార్డు కౌన్సిలర్ మధుసూ దన్ గౌడ్ కు వైస్ చైర్మన్ అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి బిఆర్ఎస్ మిగతా 2లో..





## తొర్రూరులో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 16:

**వివిధ కారణాల వల్ల తొర్రూరు** మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. ఈ మేరకు ఎన్నికల అధికారి ఆర్డీవో గణేష్ వాయిదాను ప్రకటించారు. తిరిగి నేడు మధ్యాహ్నం 12.30 గంటలకు ఎన్నిక నిర్వహిస్తామని ప్రకటించారు. తొలుత గెలుపొందిన కౌన్సిలర్లతో ఆర్డిఓ గణేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ప్రకటించారు.తొర్రూరు మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో బీఆర్ ఎస్ 9 సీట్లు, కాంగ్రెస్ 7 సీట్లు గెలిచిం ది. అయితే ఎమ్మెల్యే మామిడాల యశ స్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్యతో కూడిన ఎక్స్-ఆఫీషియో మెంబరతో కాంగ్రెస్ బలం 9కి చేరింది. ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ తొర్రూరు మున్సిపాలిటీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కడియం కావ్య ఓటుపై అభ్యంతర మిగతా 2లో..

# వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా మిడిదొడ్డి మాధవి




(మొదటి పేజీ తరువాయి)

నుండి బయటికి వచ్చి ఏదో పార్టీ టికెట్ కోసం వేచి చూస్తున్న క్రమంలో ఆయనకు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ లభించింది. అంతకు ముందు టికెట్ వస్తుందో లేదో తెలియని సమయంలోనే ఆయన వెంట ఎస్ఎల్ఎన్ రమేష్‌తో పాటు మధుసూదన్ గౌడ్ మరి కొందరు కూడా వెళ్లారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల్లో పోటీ చేసి భారీ విజయం సాధించడంతో నమ్మినవారికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్‌గా జనరల్ మహిళకు రావడంతో ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి మాధవికి చైర్మన్ అలాగే మధుసూదన్ గౌడ్‌కు వైస్ చైర్మన్ అవకాశం కల్పించి తన విశ్వాసాన్ని చాటుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో 33 వార్డులకు గాను 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ హస్త గతం చేసుకోగా మరో రెండు వార్డులు కూడా కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రులు గెలిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల అధికారి సుబ్రహ్మణ్యం సోమవారం 11 గంటలకు కౌన్సిలర్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ల ప్రక్రియ పూర్తి చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మునిసిపాలిటీని 20ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ చేసుకుంది. ఎమ్మెల్యేకు అత్యంత ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి మాధవిని చైర్మన్‌గా అవకాశం వైస్ చైర్మన్‌గా పదవ వార్డు కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్‌కు వైస్ చైర్మన్ అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి బిఆర్ఎస్ నుండి బయటికి వచ్చి ఏదో పార్టీ టికెట్ కోసం వేచి చూస్తున్న క్రమంలో ఆయనకు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ లభించింది. అంతకుముందు టికెట్ లేదో తెలియని సమయంలోనే ఆయన వెంట ఎస్ఎల్ఎన్ రమేష్ తో పాటు మధుసూదన్ గౌడ్ మరికొందరు కూడా వెళ్లారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల్లో పోటీ చేసి భారీ విజయం నమ్మినవారికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గా జనరల్ మహిళకు రావడంతో ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి చైర్మన్ అలాగే మధుసూదన్ గౌడ్ కు వైస్ చైర్మన్ అవకాశం కల్పించి తన విశ్వాసాన్ని వనపర్తి మున్సిపాలిటీలో 33 వార్డులకు గాను 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ మరో రెండు వార్డులు కూడా కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రులు గెలిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల అధికారి సోమవారం 11 గంటలకు కౌన్సిలర్ ల చేత ప్రమాణ స్వీకారం అనంతరం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ల ప్రక్రియ పూర్తి చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మాటున లింకు దోపిడీ

**రాయపర్తి, వర్ధన్నపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-16 ఫిబ్రవరి:**

అన్నం పెట్టే రైతుకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయి. ఒకవైపు ప్రకృతి కన్నెర్ర చేస్తే, మరోవైపు ప్రభుత్వ నిబంధనలను సాకుగా చూపి ప్రైవేట్ ఫర్టిలైజర్ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా బస్తాతో పాటు ఇతర అనవసరమైన 'లింకు' ఉత్పత్తులు కొనాల్సిందేనని మొండికేస్తూ, రైతుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

## అసలేం జరుగుతోంది?

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ సాకుతో కొన్ని ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల యజమానులు సరికొత్త దందాకు తెర లేపారు.

## లింకు కష్టాలు

యూరియా బస్తా కావాలంటే దానికి సంబంధం లేని ఇతర మందులు లేదా లింకు ప్రొడక్టులు కచ్చితంగా కొనాలని వేధిస్తున్నారు.

## అదనపు ధరలు

వాస్తవానికి యూరియా బస్తా ధర ₹275 నుండి ₹300 లోపు మాత్రమే ఉండాలి. కానీ, లింకు పేరుతో రైతుల వద్ద నుంచి వందల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.

## యాప్ సాకు

సర్వర్‌లో సమస్యలు ఉన్నాయని, యాప్‌లో నమోదు కాలేదని చెబుతూ రైతులను గంటల తరబడి నిలబెట్టి, చివరికి ఎక్కువ ధర ఇస్తేనే బస్తాలు ఇస్తామని బేరసారాలకు దిగుతున్నారు.

"మాకు వేరే దిక్కు లేక, మీడియా వారికి చెప్పుకోలేక, అడిగే వారు లేక వారు అడిగినంత ఇచ్చుకోవాల్సి వస్తుంది. అధికారులు కనీసం అటువైపు చూడటం లేదు." – ఓ బాధితుడైన రైతు ఆవేదన.

## అధికారుల తీరుపై విమర్శలు

ఈ అక్రమ దందా బహిరంగంగా జరుగుతున్నా, వ్యవసాయ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. "ఫిర్యాదులు చేసినా చూద్దాం.. చేద్దాం" అన్న ధోరణిలోనే వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం ప్రైవేట్ వ్యాపారులకు వరంగా మారింది.

## రైతులు గమనించాలి

యూరియా బస్తా నిర్ణీత ధర ₹300 మించకూడదు.

ఏ షాపు యజమాని కూడా యూరియాతో పాటు ఇతర మందులు కొనాలని నిర్బంధించకూడదు.

ఎవరైనా అదనపు ధర వసూలు చేస్తే వెంటనే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి (AO) లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయండి.

# తొర్రూరులో మున్సిపల్ ఎన్నిక వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ తరపున గెలిచిన 9 మంది కౌన్సిలర్లను తీసుకుని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు మున్సిపల్ కార్యాలయం లోపలికి వెళ్లి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లతో ఆ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు బయటకు రావాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా నినాదాలు చేయడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకోవడం, కొంతమంది ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పోలీసులు లాఠీచార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్లపై ఫిర్యాదు..

నాలుగవ వార్డు నుంచి గెలుపొందిన పేర్ల జంపన్న మద్యం లైసెన్స్ పొంది వ్యాపారం చేస్తుండడంతో కాంగ్రెస్ 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ దానిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

నామినేషన్ సమయంలో ఈ విషయం ఎన్నికల అధికారులకు తెలుపకుండా మోసగించాడని, అతని ఎన్నిక చెల్లదని ఆరోపించారు.

దీనిపై క్లియరెన్స్ వచ్చిన తర్వాతనే ఆయనను ఎన్నికకు అంగీకరించాలని కోరారు. దీనిపై అధికారులు విచారణ జరుపుతామని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ఎంపీ కడియం కావ్య కు ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా అధికారం ఉందని, దీనిపై రాద్ధాంతం చేయడం సరికాదని తెలిపారు. ఆమె మున్సిపాలిటీ కి వచ్చే క్రమంలో బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సంస్కార రహితమని తెలిపారు. ఏదైనా ఉంటే న్యాయపరంగా చూసుకోవాలే తప్ప ఇలా ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం సరికాదన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల రాద్ధాంతంతో నేటికీ ఎన్నిక ప్రక్రియ వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో ప్రకటించారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ

తొర్రూరు మున్సిపల్ పాలకవర్గ ఎన్నిక నేపథ్యంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. తొలుత టిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో మున్సిపాలిటీకి చేరుకున్నారు. వారిని తోడుకొని దయాకర్ రావు మున్సిపాలిటీ వరకు రాగా అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా దయాకర్ రావు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. తదుపరి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపాలిటీకి చేరుకున్నారు. అదేవిధంగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చేరుకోగా టిఆర్ఎస్ నాయకులు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎస్పీ శబరిష్,డిఎస్పి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ఆందోళనకారులను చెదరగొట్టారు.



# మహబూబాబాద్ అభివృద్ధి.. ప్రజల ఆశయ సాధన





## మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 16**

సోమవారం మెజారిటీ కౌన్సిలర్ల మద్దతుతో నూతనంగా ఎన్నుకోబడిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ (స్వతంత్ర అభ్యర్థి) జ్యోతి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి హార్దిక శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహబూబాద్ జిల్లా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా

ఈ విజయంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ నిరంతర పోరాట పటిమ, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ సమర్థ నాయకత్వం, చాకచక్యమైన వ్యూహంతో ఈ విజయం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు.

మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవలో నూతన అధ్యాయం ప్రారంభమైందని ఆశిస్తూ చైర్మన్ జ్యోతి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లా డుతూ మానుకోట పట్టణం ని ప్రగతి పథంలోనే అభివృద్ధి కి నాంది పలుకుతా, ఎలాంటి ఒత్తుళ్లకు లోను కాకుండా అన్నాపని సక్రమంగా చేసి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వ ర్యంలో పనిచేసి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని, నా ఎన్నికకు సహకరించిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు భరచంద్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ ని అభినందించిన వారిలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ రాజేశ్వర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ కౌన్సిలర్లు ఖలీల్, రాజు, నాగేశ్వరరావు, కాటా భాస్కర్, శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ శాన్ వాజ్ ఖాన్



**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 16:**

కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ గా షాన్ వాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ జనార్దన్ రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కల్వకుర్తి మున్సిపల్ లోని 22 వార్డులకు ఈనెల 11వ తేదీన నిర్వహించిన ఎన్నికల పోలింగ్ లో ఓటర్లు వినియోగించుకున్న తమ ఓట్ల కౌంటింగ్ ఈనెల 13వ తేదీన విజేతలను ప్రకటించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కౌన్సిలర్ ఎన్నికైన 22 వార్డుల కౌన్సిలర్లచే ఆర్డిఓ జనార్దన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ తో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు,. అనంతరం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుండి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గా కల్వకుర్తి 21 వ వార్డు కౌన్సిలర్ మబ్బు రామరాజు ప్రతిపాదించగా పదవ వార్డు కౌన్సిలర్ బలపరిచారు దీంతో చైర్మన్ గా ఒకరు మాత్రమే పోటీలో ఉండటంతో కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో జనార్దన్ రెడ్డి ప్రకటించారు. వైస్ చైర్మన్ గా షాన్ వాజ్ ఖాన్ పేరును 15వ వార్డు కౌన్సిలర్ అస్మిత చంద్రకాంత్ రెడ్డి ప్రతిపాదించగా 22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ కుమార్ బలపరిచారు. దీంతో కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ గా షాన్ వాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ జనార్దన్ రెడ్డి ప్రకటించారు. 22 వార్డులలో 13 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఐదు మంది బిజెపి కౌన్సిలర్ లు, ముగ్గురు టిఆర్ఎస్ కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్ లచే ప్రమాణస్వీకారం చేయించారు. స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా**
**కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల అనంత కుమార్**

కల్వకుర్తి పట్టణ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నాపై పెట్టుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అమె తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారులలో బాణసంచాలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసమే ఏర్పడిందని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వమే నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ చైర్మన్ మాధవికి చిన్నన్న ఆత్మీయ సత్కారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మునిసిపాలిటీకి సోమవారం నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన మిడిదొడ్డి మాధవికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆత్మీయ సత్కారం చేశారు. మునిసిపల్ చైర్మన్ ప్రమాణ స్వీకారం అనంతరం ఆమె ఇంటికి చేరుకున్న చిన్నన్న పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని అన్నివేళలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, నాయకులు నిరంజన్ బాబా, సహదేవ్ యాదవ్, రామేశ్వర్ రెడ్డి, హరిబాబు రెడ్డి, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థికి అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ దాతృత్వం. -జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా 10వేల నగదు అందజేత

**పెద్దమండడి నేటి ఫోకస్ న్యూస్:**



పెద్దమండడి మండల కేంద్రానికి చెందిన అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున ఓ పేద విద్యార్థికి పదివేల ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అదే మండలంలోని అనకాయపల్లి తండాకు చెందిన తేజ నాయక్ అనే వైద్య విద్యార్థి మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా తేజా నాయక్ పేద కుటుంబం కావడం వల్ల పుస్తకాల కొనుగోలు నిమిత్తం తండావాసులు అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన దివంగత అయ్యప్ రెడ్డి కుమారుడు హైదరాబాద్ లో (అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్) గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న కుమార్ రెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి చేతుల మీదుగా పదివేల నగదును అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో పాటు తండావాసులు ప్రసన్న కుమార్ రెడ్డి సేవలను హర్షిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 12 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పులిమామిడి మమత

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 16**

సదాశివపేట పట్టణంలో జరిగిన సాధారణ ఎన్నికలలో జరిగిన యుద్ధంలో గెలిచిన పులిమామిడి మమత సోమవారము రోజున ఉదయం 11గంటల 15 నిమిషాలకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఇట్టి సందర్భంగా మున్సిపల్ కమీషనర్ తౌట శివాజి గారు గెలిచినటు వంటి పులిమామిడి మమతకు మున్సిపల్ తరపున గెలిచిన సర్టిఫికెట్ ను అందజేసి కంగ్రాట్యులేషన్స్ తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులి మామిడి మమత తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటాం-పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 16:**




కల్వకుర్తి మున్సిపాలిటీ మున్సిపల్ ఎన్ని కలలో భార తీయ జనతా పార్టీ ఐదుగురు కౌన్సిలర్లు విజయం సాధించిన సందర్భంగా సోమవారం బిజెపి కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్లు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ,కేతావత్ రేణుకలు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని వార్డు అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని బిజెపి పార్టీ ఉన్నతికి కృషి చేస్తామని బీజేపీ కౌన్సిలర్లు తెలియజేశారు

సన్మానం అనంతరం బిజెపి శ్రేణులతో భారీగా ర్యాలీగా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి తరలివెళ్లి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేన్నం శేఖర్ రెడ్డి,బండల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్,మోహన్ రెడ్డి,నరెడ్ల శేఖర్ రెడ్డి,గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి,ధన్నోజు నరేష్ చారి,నాప శివ, నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన సందర్భంగా సంతోషాన్ని వక్తపరచిన పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 16**



సదాశివపేట పట్టణంలోని సాధారణ ఎన్నికలు 2026లో జరిగిన ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయ ఢశీకా మోగించిన సందర్భంగా తన హర్షాన్ని వ్యక్త పరచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు. టీసీసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారి ఆదేశానుసారంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారని, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేరుస్తుందని, అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు అన్నారు. సదాశివపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజున 26 వార్డులకు సంబంధించిన ఓటరు మహాషయులతో కలిసి మన జగ్గన్న గారు పెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతం ఐయ్యిందని అన్నారు. ఇట్టి సభలో మన జగ్గన్న గారు ప్రజలకు ఇచ్చిన హామీలవల్ల కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎక్కువ మంది ఓటు వేసి ఆశీర్వదించారని, అందువల్లనే కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి మరియు సదాశివపేట పట్టణాలలో రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకుందని అన్నారు. ఈ క్రెడిట్ మన జగ్గన్నకే దక్కుతుందన్నారు. జగ్గారెడ్డి గారు ప్రకటించిన మాదిరిగానే మునిపల్లి అంజమ్మ సత్యనారాయణల కు చైర్మన్ పదవి, రేణుక చిరంజీవిలకు వైస్ చైర్మన్ పదవులను ఇప్పించ్చి మాట తప్పని జగ్గారెడ్డిగా ఆయన మాట నిలబెట్టుకున్నారని పులిమామిడి రాజు పత్రికా ముఖంగా తన సంతోషాన్ని వక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో సీడీసీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధక్షులు చాట్ల సిద్దన్న, చెర్యాల అంజన్న, కంది కృష్ణ, బింబాధర్ చారీ, బక్కప్ప, ఒగ్గు శ్రీనివాస్, బల్ రామ్ శ్రీనివాస్, నల్ల శంకర్, చాపల హన్మంతు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు లో మంగళవారం సెక్షన్ 163 (144sec) అమలు

## జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 16**



తొర్రూరు మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించబడుతున్న సందర్భంగా మంగళవారం శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 ొవఘ) అమలు చేస్తున్నట్లు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ముగ్గురు కంటే ఎక్కువ మందికి వ్యక్తులు ఎటువంటి ప్రైవేట్ లేదా పబ్లిక్ ప్రదేశాలలో గుంపులుగా చేరరాదు. అనుమతి లేని వాహన ర్యాలీలు, టూర్ వాహనాలు లేదా ఇతర రవాణా సదుపాయాల ద్వారా ఎం సి సి ఉల్లంఘించే విధంగా సంచారం నిషేధించబడింది.

ప్రజా ర్యాలీలు, ప్రదర్శనలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, నినాదాలు చేయడం, రహదారులు, హైవేలు, ఫుట్‌పాత్‌లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం పూర్తిగా నిషేధించబడింది.

ఎఫిజీలు, టైర్లు లేదా ఇతర దహన పదార్థాలను ప్రజా ప్రదేశాల్లో కాల్చడం కఠినంగా నిషేధించబడింది.

లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించబడింది.

ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే సందేశాలు, చిహ్నాలు, ప్లకార్డులు, జెండాలు ప్రదర్శించడం చట్టరీత్యా చర్యలకు దారి తీస్తుంది.

ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధుల నివాసాల వద్ద ఏ విధమైన ఆందోళనలు అనుమతించబడవు. ఎన్నికల ప్రాంగణంలో అనుమతి ఉన్న వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుంది.

ప్రజలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ విజ్ఞప్తి చేశారు.



# టిఆర్ఎస్ కౌన్సిలర్ సన్మానించిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 16:**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన టిఆర్ఎస్ కౌన్సిలర్లను 3వ వార్డు కౌన్సిలర్ రాము నాయక్, 14వ వార్డు భావండ్ల మంజులమధు, 19 వ వార్డు ఎండి షాహెద్ లను కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకురాలు మల్లీశ్వరి, నాయకులు ఉన్నారు.